# వేటు మీద వేటు


(నవ్వుల నాటిక)


రాంపా

రాజకీయ నాయకుడి ఇల్లు

కర్టెన్ తెరవగానే ఓ గుడ్డతో చేసిన మనిషి బొమ్మ ఒక్క వుదుటున వచ్చి పడుతుంది. దాని మీదకి పరుగుతో వచ్చి కసిగా కూచుంటాడు. కొణుజు. బాక్సింగ్ పంచ్‌లు ఇస్తాడు. ఒకటి నుండి పది దాకా నెంబర్లు లెక్కపెట్టినట్లు మైమ్

పుస్తక
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
తెనాలి. Cell : 9392055065






**చేసి విజయగర్వంతో కేక పెడతాడు. వెనక నుంచి రాజకీయ నాయకుడు వచ్చి కొణుజు నెత్తి మీద ఒకటి వేస్తాడు. కొణుజు గిర గిరా తిరిగి సోఫాలో పడతాడు.**

కొణుజు : అయ్యా! తమరా! ఈ బొమ్మకు ప్రాణం వచ్చిందేమో అనుకున్నా!

రా.నా. : వస్తుందిరా ! దానికి రావడం, నీకు పోవడం ఒకేసారి జరుగుతాయిరా!

కొణుజు : అలా సెలవీయకండయ్యా ! నన్నెప్పటికైనా ఒలెంపిక్స్‌కి పంపిస్తానని వాగ్దానం చేశారు ! మైకు టైసన్ని మించిపోయేట్లు చేస్తానన్నారు.

రా.నా. : అరేయ్ ! ఆ మైక్‌టైసనిప్పుడు కండలు మెత్తబడి మూల పడ్డాడురా. అయినా సరే వాడు నీ నెత్తి మీదొకటిస్తే కాళ్లు తుడుచుకుండే పట్టా కింద కూడా పనికిరావు రోయ్.

కొణుజు : మీరెన్నన్నా అనండి– మీ మాటే నాకు ఏదం. అంతే !

(వెనక్కు వెళ్లి టైసన్ ఫోటోకి దండం పెడతాడు)

రా.నా. : అందుకేరా నీవు అచ్చమైన ఓటరువి. నీలాంటి వాళ్లు కోట్లలో వుండబట్టే నాలాంటి రాజకీయనాయకులు ఇచ్చల ఇడిగా వర్ధిల్లుతున్నారు.

కొణుజు : బాగుపడే లక్షణం కాదు (చిన్నగా)

రా.నా. : ఏంట్రా నాకే ఏదో సెప్తాన్నున్నావు.

కొణుజు : అదేం లేదయ్యగోరు. ఆ కొండంత మనిసితో బాక్సింగ్ చేయాలన్న కొండంత కోరిక తగునా అనుకుంటూ బాగుపడే లక్షణం కాదు అని నన్ను నేనే అనుకుంటున్నాను.

రా.నా. : సాద్దాసాద్యాలు ఆలోసించకుండా దేన్నైనా ఆశించడం ఈ యుగదర్మంరా ! తప్పకుండా పెద్ద బాక్సేర్‌వవుతావు.

కొణజు : కాదు తమరు చేస్తారు. (రా.నా. చేయి తన నెత్తి మీద పెట్టుకుంటాడు)

యస్సై : (వచ్చి) చేస్తారు. నన్ను డీయస్పీ చేస్తానన్నారు. చివరికి ఎస్సై పోస్టే లేకాపోకా వేలాడేట్టు చేశారు.

రా.నా. : సగం జీతం వస్తనే వుంది కదయ్యా ! అక్కడికేదో బొచ్చెకొట్టుకుంటూ అడుక్కుతింటున్నట్లు మాట్లాడుతున్నావు.

యస్సై : మిమ్మల్ని నమ్ముకుంటే ఆ బొచ్చె కూడా దొరికేట్లు లేదు.

కొణుజు : అయ్యగారి మీద యిసోసం తగ్గించుకోమాకు పోలీసాయనోయ్

రా.నా. : నా కెదురు తిరగిన ఆ టీచరమ్మను పోలీసు స్టేషన్‌కి రప్పించి పరువు పోయేట్టు సేమయన్నాను గానీ మహిళా సంఘంవోళ్లు నా ఇంటి ముందు టెంటేసి నిన్ను ససుపెండ్ సేసిందాకా వొదలకుండా అయ్యేట్టు సేయమన్నానా!

కొణుజు : ఏదో కాకి బుద్ధి కాకికి ముద్దు.

రా.నా. : అరేయ్ ! పెద్దవాళ్లం ఆంతరంగిక యిసయాలు మాట్లాడుకుంటున్నాం. నువ్వు లోపలకి పో (కొణుజు తలగోక్కుంటూ వెళతాడు) ఓ పోటోగాపర్ని తీసికెళ్లి ఆ టీచరమ్మ కాళ్లు పట్టుకుని పేపర్లోయేయించి పోటో రాజకీయం సేయొచ్చుగా.

యస్సై : బూటు కాలితో తంతుంది.

రా.నా. : పిన్నీసు పెట్టిన లబ్బరి సెప్పులేసుకు తిరిగే ఆవిడకు బూట్లేవిటయ్యా !

యస్సై : అదేమరి ! ఆవిడ యస్సైగా సెలక్టయింది. రేపో ఎల్లుండో ఆవిడ యస్సై అవుతుంది. నేను రివర్టయిపోయి ఆవిడ దగ్గర ఏ హెడ్డుగానో, హెడ్డులేని వాడిగానో వళ్లు విరుచుకోవాల్సి వస్తుంది.

రా.నా : ఇదేదో మలుపు తిరిగేట్టుందే ! అవునూ– మన సత్తే పే సత్తాగాడు ఏ అడ్డా మీదున్నాడో ఇప్పుడు

కొణుజు : (లోపల్నుంచే) అన్ని అడ్డాలు మీరు పెట్టినవేగా. పేరు వాడిది. సారాలు, శారీలు, దొంగనోట్లు, బంగారు బిస్కెట్లు, గంజాయి మొక్కలు, గడ్డిగోదాములు ఒకటా రెండా వాడి క్యాడా ఓ సెల్‌ఫోన్ కొనిపెట్టండి బాబో అంటే నా మాట యిన్నారు కాదు.

రా.నా. : అరేయ్ ! నీ నోట్లో బంకమట్టి తట్ట కొట్టా ! నువ్ నోర్మూయరా!

సత్తి : సత్తే పే సత్తా ! ( ఎంట్రీ కాకుండానే వచ్చిన సత్తి కేకవిని యస్సై సోఫా వెనక దాక్కుంటాడు) ఏందన్నా ఏళగాని సత్తే పే సత్తా అంటాండవ్

రా.నా : నువు పాండవులు తలచుకుంటే క్రిష్టుడొచ్చినట్లుగా ఒస్తావురా.

సత్తి : సర్లే (అని కూర్చోబోతూ యస్సైని చూసి) ఒరే ఒరే ఒరే ! రేపూ మాపూ తెలియని ఈ రేపులాయన యిక్కడున్నాడేది. ఇది రేపా మాపా రేపు మాపా

రా.నా: అందుకోసమా ! నీకేక యినగానే మొహం సాటు సేసుకున్నాడు. సిగ్గుసిందేసిందేమో!

సత్తి : అందుక్కాదులే యిదింకో ఎపిసోడు. మొన్న పూటుగా తాగి నేను లేని ఏల మా యింటి కొచ్చాడు. మా ఆడది చెప్పిప్పి ఎడాపెడా రెండేసి పంపించింది. ఆ మర్నాడు దొరికుంటే ఈడి ఎముకలతో సున్నం చేసి ఈడత్తగారింటి గోడక్కొట్టేవోణ్ణి.

రా.నా.: తొందరగా పామోషన్ రావాలని రికార్డు బాగుసేసుకుంటున్నాడులేరా ! రేపొద్దున ఈ లాఠీ మనకెందుకైనా పనికొస్తది వదిలేయరా !

(కొణుజు వస్తాడు. అతనికి సత్తే పే సత్తా అంటే హీరోవర్షిప్)

కొణుజు : నమస్తే అన్నా ! అహా కండలే కండలు. కుండల్లాంటి కండలు

రా.నా. : వీడొకడు కండల పిచ్చోడు. వాణ్ణలా పిసికి పెట్టకు.

కొణుజు : అవునండయ్యా ! నేనిప్పటి దాకా గమనించనే లేదు. మీ మామగారి బూడిద గంగలో కలిపి వత్తానని ఎల్లినప్పుడు కట్టిన కట్టు అట్టనే వుంది (వేలుని చూస్తూ) ఎందుకనబ్బా !

సత్తి : అర్రెరే ! ఏమయిందన్నా ! పాతనొప్పయి తగులుకుందా ఏం (యస్సై కూడా ఆశ్చర్యంగా చూస్తాడు)

రా.నా : అవున్రా ! కిటికీ తలుపులో పడి వేలు నలిగింది. యింకెంత కాలముంచాలో ఏమో ఈ కట్టు.

కొణుజు : అప్పుడు నేనడిగితే తేలు కుట్టిందన్నారు. యిప్పుడు కిటికీ తలుపంటున్నారు. మామా ! మామా ! మామా !

రా.నా. : అరేయ్ ! వీడికో పిడిగుద్దు యివ్వరా తెరిసినోరు మూసేట్టు లేదు !

కొణుజు : వద్దులేండయ్యా ! (వెళతాడు)

రా.నా. : రేపు ఎలచ్చన్లొస్తున్నాయి ! నాకు టికటి గారంటీ ! ఆ టీచరమ్మ గోలతో నాకు ఆడ ఓట్లు ఎదురు తిరిగేట్టుగా వున్నాయి. వాళ్ల సింపతీ మనకు రావాలంటే ఈ కాకిగాణ్ణి తన్నుకుంటూ తీసికెళ్లి ఆ టీచరమ్మ కాళ్ల మీద పడేయాల ! అదీ

యాక్సను ! స్క్రిప్టు నీకు సెపక్కర్లేదుగా...

సత్తి : ఓ ! ఈ డ్రామా నాకు బాగా నచ్చింది. రెచ్చిపోయి నటిస్తా పో !

రా.నా. : గల్లంతు సేయకురరేయ్ ! ఈడితో మనకు సాలా పనులున్నాయన్నానుగా !

కొణుజు : ఏదన్నా ! బాక్సింగ్ శాంపిలొకటి చూపించు. (యస్సైని, సత్తిని ఎదురెదురు నించో పెట్టి సత్తి విజలేస్తాడు)

రా.నా. : అరేయ్ ! రేపు ఈణ్ణి కూడా నీ ఎంట తీసికెళ్లరా పక్కనుంటాడు. ఏదో ముచ్చటపడుతున్నాడు.

సత్తి : సత్తే పే సత్తా ! (జబ్బలు చరుచుకుంటాడు)

యస్సై : (లాలనగా) అవునరేయ్ ! సత్తిగా నీకీ పేరెలా వచ్చిందిరా !

సత్తి : నువ్వు సత్తా సూపిస్తే పై సత్తా నేను సూపిస్తా ! ఎత్తుకు పై ఎత్తు వేస్తే పత్తా లేకుండా సేస్తా ! చనువెక్కువ తీసుకోకు పదా ! (యస్సై ఎవరూ చూడకుండా కొణుజుని తంతాడు)

కొణుజు : అమ్మో ! నా కాలిరిగి మూడు కాళ్లయినట్టుంది బాబో !

సత్తి : ఆణ్ణేమన్నావురా (మోకాలితో యస్సై వీపు మీద ఒకటిచ్చి తీసికెళ్తాడు. కొణుజు కుంటుతూ లోపలికెళ్తాడు.)

రా.నా. : (దేవుడి క్యాలెండరు వెనక్కు తిప్పుతాడు. వెనక కుర్చీ మీద పెద్ద ఉంగరం బొమ్మ వుంటుంది.) నా యిల్లూడ్చిన వాణ్ణి, నా వళ్లు తుడిచిని వాణ్ణి, నా కాళ్లొత్తిన వాడిని నా యిష్టం వచ్చిన వాడిని మంత్రిని సేయగలిగే కుర్చీలో నన్ను కూసోబెట్టే అద్భుతమైన మహిమ గల ఉంగరం తల్లీ ! నా వేలునంటే వుండమ్మా ! నీకు వేలు వేలు దండాలు ! వేలు వేలు దండాలు !

-లైట్సాఫ్ అండాన్-

రాజకీయనాయకుడు దేవుడి ఫోటోకి అగరవత్తీ వెలిగిస్తుంటాడు. పూజారి వచ్చి కూచుంటాడు. ఆనందంగా చూస్తూ.

పూజారి : ఆహా ! ఏమి భక్తి. రెప్ప పాటులో ముక్కోటి దేవతలు ప్రత్యక్షమవుతారా అనిపించేట్లుగా వుంది.

మరిచేపోయాను. ఆ రోజు మహిళా సంఘం వాళ్లు నీచాతి నీచమైన ఘోరాతి ఘోరమైన దుర్భాషలతో మిమ్మల్ని తూలనాడుతుంటే ఒక్క క్షణం మీలో కించిత్ చెడు వుందని మతి భ్రమించిందంటే నమ్మండి.

రా.నా. : నా సంగసేవతత్పరత, నా దాన గుణ శీలత అంత బాగా తెలిసిన మీకే అలా అనిపించిందంటే ఇక ఎర్రి జనం గొర్రెజనం నన్ను సెప్పులు రాళ్లతో కొట్టినా కొడతారు కదండీ.

పూజా : అసుర సంధ్యవేళ తథాస్తు దేవతలు తిరుగుతుంటారు. మీకై మీరు అనుకోకండి నిజమయ్యేను.

రా.నా. : మీరు కవులు కూడా కదా...మీ నోటితో ఓ బూతు పదం వినాలని కసిగా వుంది. వినిపిద్దురూ..

పూజా : హరిహరీ ! (చెవులు మూసుకుని) ఇదెక్కడి కసండీ-కర్ణకఠోరమైన బూతు పదాలు లేని మాటల్లేవు కదండీ ! ఈ రోజుల్లో చిన్నా పెద్దా డాక్టరు లాయరు ఒకరేమిటి సర్వజనావళి ఎవరు నోరు తెరిచినా నాలాంటి వాళ్లు చెవుల్లో సీసం పోసుకోవల్సిందే !

రా.నా. : పోన్లెండి ! ఏదన్నా పజ్జెం చదవండి నన్ను మెచ్చుకుంటా !

పూజా : దానికేం భాగ్యం "భువరా..."

రా.నా : రాజాధిరాజులం కదా ( ఉంగరాన్ని ముద్దుపెట్టుకుని మీసం మెలివేసుకుంటాడు)

పూజా : భువరా ! మనస్సు వాసనబోయి వెల వెలలాడ

పై తొడుగుల పన్నీరులు చల్లి కల్లుతాగి
తిరుగుతుంటే చెల్లునకటా ! ఈ జగతి అధోగతి
వర్ణింప వర్ణముల్ సువర్ణములైన
నేమి-భూభారా!



# నావన్నీ అలాంటివే!

అందచందాలను ఆరబోయడంలో అందరికంటే కాస్త ముందడుగు వేసిన సుమన్ రంగనాథ్ గుర్తుందా మీకు? మోడలింగ్ గురించి తెలిసినవాళ్లకు ఎవరికైనా గుర్తుండే వుంటుంది. ఇంతకీ ఈ అమ్మడు ఏమంటోందో తెలుసా? నావన్నీ అలాంటి ఆలోచనలే అంటోంది. ఎలాంటివీ అని అడిగితే, నాకు వయసు వస్తూంటుంది గానీ, ఇప్పటికీ కుర్ర ఆలోచనలే వస్తుంటాయి. ఎప్పుడూ సెక్సీగా వుండాలనేది నా కోరిక అంటోంది. ఇంకా ఏవేవో చెబుతోంది. తనకు నచ్చకపోతే రెబల్‌గా మారిపోతానని, మేథమేటిక్స్‌లో ఎఫిషియంట్‌ననీ, నేను ఇంకా చిన్నపిల్లనే అనీ తెగ చెప్పుకొస్తోంది. మొదటి పెళ్లి ఫెయిలయితే మాత్రం, నేనంటే వెంటపడే వాళ్లు బోల్డంతమంది వున్నారు అంటూ సుమన్ రంగనాథ్ చెప్పే మాటలు వింటూంటే, స్వీట్ ట్వంటీ అనిపిస్తోంది కదూ!



B9

రా.నా : బావుందండీ , నా మండలంలో ఆడవాళ్లందరికీ సీరలూ గాజులు పెట్టి మర్యాద సేయడం నా తచ్చన దర్మంగా బావిస్తున్నా. ఆ కార్యేక్రమాన్ని మీరు దిగ్గిజయంగా నడపాలి.

పూజా : ఓ అలాగే.

కొణుజు : (వచ్చి) వందనా బ్రదర్స్‌లో అందరికీ చందనాలు పూసి లోపాలు గల చీరలు రకరకాల స్కీముల్లో అమ్ముతున్నారంట. టోకున లేపేద్దామంటారా.

రా.నా. : నువ్వు తల దూర్చావంటే .....

కొణుజు : అమ్మో !

(పూజారి పిచ్చి చూపులతో వెళతాడు)

రా.నా. : ఇంతకీ మన సత్తేపే సత్తాగాడు, ఆ పోలీసోణ్ణి తన్నుకుంటూ తీసి కెళ్లడా ఆ టీచరమ్మ కాళ్ల మీద....

కొణుజు : ఆవిడ కరాటే నేర్చుకుందిట. ఇద్దరి నడుములు కుడుములు చేసి పంపించింది.

రా.నా. : మరి నిన్నేమనలేదురా!

కొణుజు : నేను బయంతో చేతులిలా పెట్టా. నన్నో చాంగ్ చూచాయ్ అనుకుందో ఏమో! నా జోలికి రాలేదు. సందు చూసుకుని గంతేసి వచ్చేశా!

రా.నా. : నిన్ను కొట్టడానికి చేతులెవరికి లేస్తాయి లేరా ! నువ్వో టైసు మైకన్‌వి గదా !

కొణుజు : మీరు అప్పుడప్పుడూ నిజాలు మాట్లాడుతారేం అయ్యగారు!

(మూలుగులు వినబడతాయి. సత్తి, యస్పై యిద్దరూ నడుములు పట్టుకుని వస్తారు)

రా.నా. : యిప్పుడే యిన్నా మీ పెతిబ ! లోపలకెళ్లి కాపడం పెట్టుకోండి

(సెల్‌ఫోన్ మోగుతుంది. కొణుజుని లోపలకెళ్లమని సైగ చేస్తాడు. కొణుజు ఏమిటా అని చూసి వెళతాడు)

రా.నా. : ఆ ! నేనేలే ! ముందు నా టికెట్ సంగతి సెప్పు. ఏంటీ ! ఈ సారికి నేను కూసోవాలా ! అరేయ్...! తల్లెవరో, తండ్రెవరో తెలియని నిన్ను సేరదీసి నా పార్టీలోకి తీసుకొని పార్టీ పెసెంటుని సేత్తే నన్నే కూకోమంటానికి ఎన్ని గుండెలు...రా.. నీకు.. ఎహే, ఉండసే ! నీ ఎమ్మెల్లేలు, మెమ్మెల్లేలు! ఎవుడి కతేంటో నాకు తెలీదనుకుంటున్నావా? రేపే అన్నింటిని పేపర్లో యేయించి ఈ జనమేజయరావు యిశ్వరూపం సూయిస్తానరే...! ఏంటీ పెజాసేవ పేరుతో దేశాన్ని అమ్ముతున్నానంటావా....! సరిగ్గా మాట్లాడిసావు....! నా పుట్టిన నేల నా యిష్టం....! మద్దెలో నీ మిమికిరి ఏందయ్యా....! ఆ! నువ్వో జర్నలిస్టువా!(నవ్వి) ఏందన్నా ఆసికాలకీ పరాసికాలకీ ఇదేనా టైము (మళ్లీ నవ్వి) ఉండమ్మా బట్టపెడతా ! అప్పుడే నీకెలా తెలిసిందే ! ఆపూజారి గాడేమన్నా కూశాడా! (ఫోను పెట్టేసి చేతివేలు చూసుకొని పెద్దగావుకేక పెట్టి గిలగిల్లాడుతూ పడిపోతాడు. లోపల్నించి కొణుజు, యస్పై, సత్తి వచ్చి గాభరాగా చూస్తారు. రా.నా. తల సత్తి వళ్లో పెట్టుకుంటాడు. యస్పై రా.నా. చేయి పట్టుకొని చూస్తాడు. కొణుజు రా.నా అరికాళ్లు రుద్దుతాడు)

సత్తి : అరేయ్ !కొణిజిగా సూస్తావేరా ! నీళ్లు తీసుకురారా !

(కొణుజు ఆపసోపాలు పడుతూ ఓ బిందెడు నీళ్లు తెస్తాడు. యస్పై నవ్వుతాడు)

సత్తి : ఆగెహె ! ఇది నవ్వే టైమా ! (యస్పై రా.నా. పంచె అంచు నోట్లో పెట్టుకుంటాడు నవ్వు ఆపుకోవడానికి)


సబ్బూ, షాంపూ కూడా తీసుకురారా అయ్యగారికి నలుగు పెట్టి తలంటి స్నానం పోద్దాం.

కొణుజు : నాకేం తెలుసు శవస్నానం అనుకున్నా !

సత్తి : నోర్ముయ్‌రా ఎదవా ! (కొన్ని నీళ్లు రా.నా. మొహం మీద చల్లుతాడు. రా.నా. విదిలించుకొని లేచి కూచుంటాడు) ఏందన్నా ఫోన్లో ఏదన్నా గుండె నొప్పి తెచ్చే మాటొచ్చిందా ఏంది?

(రా.నా. గుటకలు మింగుతూ పడిపోతాడు)

యస్పై : ఆ నొప్పి మళ్లీ గుర్తుకొచ్చిందేమో (సత్తి మళ్లీ నీళ్లు చల్లుతాడు)




కొణుజు : ఈ నీళ్లు సరిపోయేట్లు లేవుగా (యస్పై నవ్వుతాడు)

సత్తి : ఆగండ్రా, మీ యవ్వ ! ఆయనికేదన్నా అయితే మనందరి బతుకులు బజార్న పడతాయి. వున్న వ్యాపారాలన్నీ పోయి కల్లుకొట్టు పక్క బజ్జీల బండి పెట్టుకోవాల్సిందే. నేను వెళ్లి డాక్టర్ని తెస్తా.

రా.నా. : వద్దు ! ఒక్క పురుగు కూడా యిక్కణ్నుంచి కదలడానికి వీల్లేదు.

సత్తి : ఏందన్నా ! ఏమయిందే !

రా.నా. : నా ఉంగరం పోయిందిరా !

కొణుజు : ఓ ! అదా!

రా.నా. : ఏదిరా తొందరగా తేరా ! (కొణుజు జేబులోంచి బొంగరం తీసిస్తాడు)

రా.నా. : (కోపంగా) ఈడికి సెవుడు కూడా వచ్చిందన్నమాట (యస్పై, సత్తి నవ్వుతారు)

కొణుజు : మొన్న వేలన్నారు, నిన్న కిటికీ తలుపన్నారు, ఇవాళ ఉంగరమట. రేపేంటో, ఏంటో...

రా.నా. : అరేయ్ ! అదేమన్నా కోటప్పకొండ తిరనాళ్లలో తోపుడు బండిమీదమ్మే రింగనుకున్నారా ! సెరిత్రలో యిటువంటి ఉంగరం ఎవరి దగ్గిరా లేదురా! దాన్ని పెట్టుకున్నవోడు ముఖ్యెమంత్రవుతాడా !

(ముగ్గురూ పడిపోతారు. రా.నా. ఓ తాడు తీసుకొచ్చి ముగ్గుర్ని కలిపి కట్టేస్తాడు. తెలివొచ్చి చూస్తారు)

రా.నా. : సెప్పండ్రా ! సెప్పండ్రా ! ఎవుడు తీశాడో

కొణుజు : దాని యిలువా మహిమా సెప్పింతరువాత యింకెవుడు సెపుతాడయ్యా

రా.నా. : (ముగ్గురి చుట్టూ తిరుగుతాడు) మీ ముగ్గురి పొట్టలు కోయించి స్టమక్ వాష్ సేయించి తరువాత గాని మిమ్మల్ని వదిలిపెట్టన్రా. అరేయ్ !( ఏడుస్తూ) నిజం సెప్పండ్రా...! మీ కాళ్లు మొక్కుతాను. యిన్నేళ్ల నా కృషి, శ్రమ, కస్టం అన్నీ ఏష్టవుతాయిరా...నా పదవిరా... నాముఖ్యెమంత్రి పదవిరా... అరేయ్ ! నేను ముఖ్యెమంత్రినైతే మీ కందరికీ యింపోటెంటు శాకలిస్తానురా ! యింపోటెంటు శాకలు ! సెప్పండ్రా ! నా పెజాసేవ ఏం కావాల్రా....!

(పూజారి వస్తాడు)

ముగ్గురు : రండి రండి మీరే తక్కువ

రా.నా : మొన్న నీ కిచ్చిన బియ్యాన్ని ఏం సేశావయ్యా!

పూజా : మీ ఎదురుగానే శాలువాలో పోసి మూటగట్టాను కదండీ.

రా.నా. : ఆ మూటను ఏం చేశావు?

పూజా : పళ్లెంలో పోశానండి .

రా.నా : పోసినప్పుడేమన్నా సౌండ్ వచ్చిందా

పూజా : ఓ రాయి పడ్డ శబ్దం వచ్చిందండీ

ముగ్గురు : అయితే అదే !

రా.నా : మీరాగండ్రా (పూజారితో) శబ్దం ఎందుకొచ్చింది?

పూజా : అయిదు రూపాయల బిళ్ల పడిందండి. నాకు సంభావనగా ఇచ్చింది పదిరూపాయల నోటు కదా. ఈ నడమంత్రపు ధనం నాకెందుకు మీకిచ్చి పోదామని వచ్చానండీ !

ముగ్గురు : ఆ!! (ముగ్గురూ మెసులుతూనే వుంటారు)

రా.నా. : నువ్వొచ్చి పోయింతరువాతనే నా ఉంగరం కనబడం లేదయ్యా. ఏం సేశావో సెప్పు ! నీ ముఖం సూత్తే ఏదో దాస్తున్నట్లే వుంది.

పూజా : అయ్యో ! అంకురిత బ్రహ్మచర్య దీక్షాదత్తుడ్ని-మొలకు తాడు-మెళ్లో రుద్రాక్ష, ఈ జంజెప్పోగు తప్పితే నా వంటి మీద మరో వస్తువుకు నేనాశపడను.

కొణుజు : బట్టలున్నాయిగా (సత్తి కొణుజు నోరు మూస్తాడు)

రా.నా : సర్లే ! యింతదాకా వచ్చి యిసయం నీతో దాచడమెందుకు. ఉంగరమయ్యా వేలు కోస్తే తప్పితే ఊడిరాని ఉంగరం గుడ్డకట్టుతో సహా ఊడిపోయింది. ఎలా పోయిందో తెలీకసస్తున్నా !

పూజా : పుట్టు కుబేరులు. ఆ ఉంగరం పోతే



90

వేయి ఉంగరాలొస్తాయి. మీకెందుకండీ యింత చింత!

రా.నా. : అది కోటి రూపాయల విలువ సేసే వజ్రపుటుంగరమయ్యా. (పూజారి అది విని పడిపోతాడు)

ఈ షాకులొకటి (నీళ్లు చల్లుతాడు. పూజారి లేచి కూర్చుని)

పూజా : అంత మహోజ్వలమైన ఉంగరమేమిటి? మీ వేలు వదిలిపోవడమేమిటి?

రా.నా : అది పోతే నా రాజయోగం రద్దయినట్టే బాబో !

పూజా : అలనాడు ఆ జనమేయుడు తక్షకుడిపై కోపంతో సర్పయాగం చేస్తే ముల్లోకాల్లో పాములు సమస్తం వచ్చి హోమగుండంలో పడ్డాయిట.

రా.నా. : అదేమన్నా ఉంగరయాగం వుంటే సెప్పు. మన రాష్ట్రంలో వున్న ఉంగరాలన్నీ వచ్చి పడితేప నా ఉంగరం నేను వెతుక్కుంటాను.

పూజ : ఆ ఎత్తున కాకపోయినా కొంతలో కొంతైనా ప్రయోజనాన్నిచ్చే మంత్రం. ఒకటుంది.

రా.నా. : వెంటనే సేయించండి. పట్టుబట్టలు కట్టుకురావాలా...!

పూజా : ఊc !సరే!పద్మాసనం వేసి కూర్చోండి

కొంఋజు : అయ్యగారి కాళ్లు మెలికలు పడవు. ఇంకేదన్నా చెప్పండి

పూజా : మీకింకేం ఆసనాలు వచ్చా

కొంఋజు : శవాసనం ఒక్కటే వచ్చు

రా.నా : అరేయ్ ! ఈ మంత్ర పూజ అయిందాకా మీరెవరూ నోరు మెదపడానికి ఈల్లేదు.

పూజా :అలా కదలకుండా మౌనంగా వుండండి. ఇప్పుడే వస్తా. ( ఓ మట్టి ముద్ద తీసుకొచ్చి చిన్న సైజు హోమగుండంలా చేస్తాడు. రా.నా.కి పెద్ద కుంకుమ బొట్టు పెడతాడు. బిందెని పక్కకి జరుపుకుంటాడు. శాలువా రా.నా. నెత్తికి చుట్టుకోమంటాడు. రా.నా. చుట్టుకున్న తరువాత ఇప్పుడు తమరు మీ మనసులో వున్న చెడంతా బైటికి కక్కాలి (రా.నా.సందేహిస్తాడు) సందేహించకూడదు. మంత్ర సిద్ధి కాదు.

రా.నా. : నేను సిన్నప్పుడు బడెగ్గొట్టి తిరిగాను. ఎన్నో లుచ్చా పనులు సేశాను. సేస్తున్నాను. సేస్తుంటాను. ప్రజలు వట్టి ఎర్రిబాగులని నా అభిప్రాయం. డబ్బున్నవాణ్ణి ఎవరూ ఏం సేయలేరని గట్టి నమ్మకం. యిక్కడే వున్న స్వర్గ సుకాలన్నీ అనుబయించాలని మాంచి కోరిక. పెజాసేవ పేరుతో పక్క రాష్ట్రాల నుంచీ అప్పులు తెచ్చి అందులో నాకు ఓట్లేసే అలగా జనానికి కల్లు సారా తాగించి మిగిలిన దాన్ని స్విస బాంక్‌లో ఏయాలన్న జీవితాశయమూ, వీలైతే బిల్‌గేట్స్‌ని మించి పోవాలన్న చిన్న ఆశ. నా లచ్చ సాదనలో ఎటువంటి కిరాతకమైనా సేస్తాను.

కొంఋజు : చేసిన కిరాతకాలు చెప్పలేదు. అమ్మగారు ఎందుకు దూరంగా వుంటున్నారో చెప్పలేదు. మామగారు నూరేళ్లు నిండిపోయారో...! నింపి పంపారో చెప్పలేదు !

(రా.నా. పళ్లు కొరుకుతూ కొంఋజు పైకి వెళ్లబోతాడు.)

పూజా : ఈ సమయంలో ఆవేశకావేషాలు అసలే వుండకూడదు. ఇప్పుడు మీ మనసులో వున్న మంచిని చెప్పాలి.

కొంఋజు : మంచి అన్న పదం ఆయన రక్తంలోనే లేదు (రా.నా. మళ్లీ కోపంగా లేవబోతాడు)

పూజా : ఊ !ప్రశాంత చిత్తం కావాలన్నానుగా !సరే పూజ మొదలుపెడతాను. ఈ హోమగుండం లోంచి మంట పైకి లేచినప్పుడల్లా మీరు ఉప్పు చల్లుతుండాలి.

రా.నా : లచ్చలచ్చల ఉంగరాలన్నీ వచ్చి దీంట్లో పడి అలాగే వుంటాయా కరిగిపోతాయా?

పూజా : (కోపంగా) దేనికి


రా.నా : నా ఉంగరం నేను తీసుకోడానికే లెండి

పూజా : లేదు... కేవలం మీ ఉంగరమే వచ్చి మీ వేల్లో పడుతుంది అంతే

పూజా : ధర్వ్వట్ తరత్తత్ కువ్వరట్ పరిప్పట్ ధమేనా !

బిరబ్బట్ ఓదట్టల్ బరబ్బట్ దరడ్డట్ ధమేవా !... ఓం !

(అని పూర్తి చేయగానే ఓ టెన్ని కాయిట్ రింగు వచ్చి రా.నా.కొ కొట్టుకుంటుంది. రా.నా. ఇదేమిటన్నట్లు చూస్తాడు. పూజారి సైలెన్స్ అన్నట్లు వేలు చూపించి అదే మంత్రాన్ని యింకాస్త పెద్దగా చదివి




ఓం అనే వరకు ఓ గాలి నిండిన స్కూటర్ ట్యూబ్ వచ్చి కొట్టుకుంటుంది.)

రా.నా. : ఇందాక చిన్న సైజు రబ్బరొచ్చింది. ఇప్పుడు సైజు పెరగింది. లారీ టైర్లు, రైలు చక్రాలు వచ్చి కొట్టుకుంటే నాగతేమిటి మరి. మీరేదో మంత్రాలు తప్పుల తడకగా సదవుతున్నట్లుంది. లేపేయండి ఈసెట్టింగు (పూజారి అన్నీ సర్దుతుంటాడు. ఓ పిల్లవాడు చేతిలో కర్రతో వచ్చి రింగు ట్యూబ్‌ను తీసికెళ్తాడు. యస్సై, సత్తి ఏవో మూగసైగలతో ఓ వప్పందానికి వచ్చినట్లు చేసి ఒక్క ఉదుటున నడుంకి కట్టిన తాడు ఊడ తీసి పూజారిని, కొంఋజుని, రా.నా.ని ఓ దగ్గరకి చేర్చి నోట్లో గుడ్డలు కుక్కి తాడుతో కట్టేస్తారు.

సత్తి : ఇద్దరమూ ఆ వుంగరాన్ని ఎతుకుదాం. అది ఇంట్లో తప్పితే ఎక్కడా పడుండదు. నాకు దొరికితే నాది, నీకు దొరికితే నీది.

యస్సై : అరేయ్ ! నా అదృష్టం బాగుండి నాకు దొరికిందనుకో చెప్పలేం నన్ను పూడ్చిపెట్టి దాన్ని నువ్వు కొట్టుకెళ్లే ప్రమాదం వుందిగా.

సత్తి : సరలాగే ! నాకు దొరికితే నాదే అవుద్ది. నీకు దొరికినా నాదే అవుద్ది !

(అని యస్సైపై మెడపెట్టి లేపి వీళ్ల ముగ్గురిలో కలిపి చుట్టబోయాడు. యస్సై తప్పించుకొని వాళ్ల నోట్లో గుడ్డలు పీకేసి వదిలేస్తాడు. అందరూ ఉంగరం కోసం కొట్లాడతారు. నువ్వు కూడా పోటీ కొస్తున్నావా అన్నట్టు రా.నా. పూజారిని చూస్తాడు. లేదు లేదు నాకు దొరికితే మీకే ఇద్దామని అన్నట్లు పూజారి సైగతో చెబుతాడు. కొంఋజు : అయ్యా తమరు మీ మామగారిని శ్వాస ఆగిందాకా వత్తి పడేసినట్లు వీణ్ణి కూడా చంపి పడేయరాదండి. వీడు బతికుంటే మనకు బలుసాకు కూడా దొరకనిచ్చేట్లు లేడు. (నాలుక్కరుచుకుంటాడు. అందరూ ఆ c అని ఆశ్చర్యపోతారు.)

రా.నా : ఏం కూశావురా? (కొంఋజు పైకి విరుచుకుపడతాడు)

కొంఋజు : ఆ వుంగరం కోసం నువ్వు దేవుడులాంటి మామగారిని నీ చేత్తోనే దిండు పెట్టి వత్తి చంపిపడేయలే దా(రా.నా. దిండుతీసుకొచ్చి కొంఋజు మొహం మీద పెడతాడు. (అందరూ ఆc అంటారు. ఆ హడావుడిలో కొంఋజుని ఎత్తుకొని సత్తి పారిపోతాడు.

-లైట్స్ ఆఫ్ అండ్ ఆన్-

యస్సై : మీరు మీ మామగారిని చంపింది నిజమేనా !

రా.నా. లేకపోతే ఆ వుంగరం నా వేలికెలా వస్తుందిరా. ఆ ముసలోడు నేసచ్చేతరువాత తీసుకో... సచ్చింతరాత తీసుకో అంటున్నాడాయే...


యస్సై : ఆరోజు వచ్చిందాకా ఆగలేకపోయారా

రా.నా. : నీకు తెలియదు లేరా... తులసి నీళ్లు సేతిలోపట్టుకొని రేపే పోతాడనుకున్న ముసలోళ్లు పదేళ్లు, పన్నెండేళ్లు లాగిన సందర్భాలు నాకు బాగా తెలుసు. ఈ లోపులో మన వయసుడుగుతుంది. తులసి చెట్టుకి నీళ్లు పోయడమే మనకు మిగులుతుంది.

యస్సై : చంపేటప్పుడు కొంఋజు ఎందుకున్నాడు....?

రా.నా. : ఆ సమయానికి వచ్చాడు కాబట్టే వున్నాడు.

యస్సై : ఏదేలా వున్నా ! ఆ వుంగరం మీకూ, మీ ఆవిడకీ, ఆ కొంఋజుగాడికీ తప్పితే ఎవరికీ తెలియదు. తీసి దాచిపెట్టడానికి ఆవిడ లేదు. నువ్వే దాచిపెట్టి యింత గొడవ చేయాల్సిన పనిలేదు. ఇది




వాడి పనే !

రా.నా. : ఎక్కడపెట్టుండాంటావ్ ! మింగుంటాడా!

యస్పై : ఏహెపో ! వజ్రాన్నెవడు మింగుతాడు.

రా.నా. : మరి కనపడదేం

యస్పై : పోయిన వస్తువేమన్నా లారీనా?

పూజా : ఈరోజుల్లో లారీలు పోతేనే క్షణంలో ఏ పార్టుకాపార్టు విడిపోయి నెంబరు ప్లేటు ఒక్కటే అసలువాడికి మిగులుతుంది.

రా.నా. : సరే ! మనమిప్పుడేం చేయాలి?

పూజా : పెట్టుకున్న వాణ్ణి పట్టుకోవాలి !

యస్పై : అది నాకు వదిలేయండి. ఇది చెప్పండి. వడపోయగా మిగిలింది మనం. పంపకాలు చెప్పండి

పూజా : అదేమన్నా దొంగసొమ్మా...పంచడానికి

రా.నా : బాగా సెప్పారు ! అరేయ్ ! యిక నుంచి మన ముగ్గురిది శాశ్వత స్నేహం.

యస్పై : శాశ్వత స్నేహం. రాజకీయనాయకుడు (నిమిసం పాటునవ్వుతాడు)

రా.నా : ఓరినీ నవ్వుకూల నువ్వు గోరింది యిస్తా లేరా .

యస్పై : మాట తప్పకూడదు. ఏదడిగితే అది వ్వాలి (చిలిపిగా చూస్తూ)

(సత్తి లోపలకి నెడితే వచ్చి చేతులు కట్టుకుని నిలుచుంటాడు కొణుజు వెనక సత్తి వస్తాడు)

సత్తి : చూశావా అన్నా ! యీడు వుంగరం తీయలేదట. తీశానని సెపితే నవ్వు సంపకుండా వదిలేస్తావని అన్నాడటన్నా!

యస్పై కొణజును కొడతాడు.

కొణుజు : ఉంగరం ఆయనగారికిచ్చాను బాబో (రా.నా. చేతులు నెత్తి పెట్టుకొని కుప్పకూలిపోతాడు. పూజారి పైకి దండం పెట్టుకుంటాడు)

సత్తి : (పోస్ట్ అని కేక వినపడుతుంది. సత్తి వెళ్లి కవర్ తీసుకొచ్చి యస్పైకి యిస్తూ ) గవర్నమెంటు వుత్తరం మీ పేరు మీద వచ్చింది.

యస్పై : (కవర్ చదివి) నా సస్పెన్షన్ ఎత్తేసారోచ్ !

సత్తి : మీకీ శుభవార్త యిచ్చినందుకు నన్ను కానిస్టేబుల్ని సేయాల్సిందే !

యస్పై : పూజారి గారూ ! ముందు నాకు మంచి ముహూర్తం చెప్పండి వెళ్లి డ్యూటీలో చేరతాను.

పూజా : ( ఏదో లెక్కలేసి) ఐదు నిమిషాల్లో చాలా బాగుంది ! నీలో మార్పు, హోదాలో మార్పు కూడా రావచ్చు (యస్పై ఓ. యింకేం అనుకుంటూ సార్ సార్ అంటూ సత్తి వెళతారు)

రా.నా. : బుద్ధుందయ్యా నీకు...పూజారీ

పూజా : మీకోపానికి కారణం బోధపడడం లేదండీ...!

రా.నా. : ఆ యస్పై గాడికి మంచి ముహుర్తుందుకు సెప్పావు. ఫైగా మార్పులొకటి

(పూజారి గొంతు పిసకబోతాడు)

కొణుజు : అయ్యా ! ఆ పూజారిని వదిలేయండి

రా.నా. : ఫో ! నాగురించి ఎక్కడన్నా నోరు జారావంటే నిన్ను ముక్కలు చేసి కొబ్బరి పీచులో చుట్టి గుడి ఎనకపాతిపెడతా.

పూజా : హరి హరీ ! ఈ దుష్ట సంగమ దుర్భాష్యం ఎందుకు కలిగించావు స్వామి (వెళతాడు)

(సిబి ఐ ఆఫీసర్ వచ్చి కార్డు చూపించి)

సీబి ఐ : ఐమాయ్ ఫ్రమ్ సీబి ఐ. హూ యీజ్ దిస్ మాన్ (కొణుజుని చూపిస్తూ)

రా.నా. : నా సీప్ సెక్రట్రీ వాడు. ఇదిగో సెంటర్లో బుర్రాఫ్ యినెస్టిగేసనో...

కొణుజు : ఆయనకు అనడం రాదులెండి. మీరేమీ అనుకోవద్దు.

రా.నా. : నీ అంతట నువ్వొచ్చావా? ఎవుడన్నా పంపితే వొచ్చావా?

సీబి ఐ : నా టీం గూడా వచ్చింది.

రా.నా. : ఒక్క నిమిసం నువ్వొచ్చే ముందే డిల్లీ నుంచి ఫోనొచ్చింది. ఫైమినిస్టర్ పీయే నన్నెందుకో మాట్లాడమన్నారంట !

సీబి ఐ : యస్.... నో ప్రాబ్లమ్

రా.నా. (ఫోనందుకొని) ఆఁ... అయ్యా దండం ! ఎర్రకోటలో పాగా ఏసిన మీకు నేనెందుకు గుర్తుకొచ్చానో... ఓహో... ఆ యిసయమా... అక్కడే సీక్రెట్ సెంటర్లో మాట్లాడుకుందాం. ఆఁ... సెప్పండి రాసుకుంటాను. (కాగితం ముక్క మీద ఏదో రాసి కొణుజు కిస్తాడు) రాసుకున్నాను. పెట్టేత్తన్నాను. సిన్న ప్రాబ్లేమ్ వచ్చింది. మీ అవుసరముంటే సెప్పనూ... ఓకే.. (ఫోన్ పెట్టేసి ఆఫీసర్ వైపు చూస్తాడు విజయ గర్వంతో)

సీబి ఐ : (కొణుజు దగ్గర స్లిప్ తీసుకొని) లోపల కెళ్లి అమ్మగార్ని వుంగరం మింగేయమని చెప్పు ఇదే కదా మీ ఢిల్లీమెసేజ్ యిక్కడే వుండండి డోంట్ మూవ్ (లోపలికెళ్లొచ్చి వుంగరం తెచ్చి పరీక్ష చేస్తున్నట్లు చూస్తూ) ఏంటిది?

రా.నా. :గాజుముక్క

సీబి ఐ : ఏదో ఒకటి లెండి. నా వేలుకి పెట్టుకుంటాను.

రా.నా : అదెందుకు? తుప్పు పట్టిన అంగులీకం. నీ సేతి ఏళ్లకి, కాలి ఏళ్లకి మొత్తం యిరవై బంగారు రింగులు సేయించి పెడతా అది నా కొదిలేయ్.

సీబి ఐ : సరే ! నా టీం యిరవై మంది వున్నారు. వారికేటి మరి?

రా.నా : యిరవై యిరవైలు సేయిత్తా !

సీబి ఐ : అదే పాయింటు! మీ దగ్గర యింత డబ్బు ఎలా వచ్చింది?

రా.నా : అదేంటోనండి. లచ్చిదేవి ఆమంతటామె వచ్చింది. ఆమెకెందుకో నా బీరువాలు బాగా నచ్చాయి. అప్పుడప్పుడు లా బయటకెళ్లి నలుగురికీ కొత్త నీ ముకం సూయించమ్మా అని ఎంత ప్రార్థించినా యినదండీ. ససేమిరా ఎల్లనంటుంది.

సీబి ఐ : ఈ విలువగల వజ్రపుటుంగరం ఓ క్షణం కూడా యిక్కడ వుండడానికి వీల్లేదు. ప్రభుత్వ స్వాధీనమవ్వాల్సిందే. ఇప్పుడే వస్తాను. ఈలోపు మీ ఆస్తి వివరాలు సంబంధించి కాగితాలు సిద్ధం చేయండి. మీరు బద్ధకిస్తే చెప్పండి. మా వాళ్లు క్షణాల్లో వెతికి మీకే లెక్కలు చెపుతారు. మీ చార్టర్డ్ అకౌంటెంట్ని పిలిపించండి.

రా.నా. : అలాగే నండి (వినయం, కోపం, బాధ అన్నీ)అని... ఆఫీసర్ వెళ్లిపోతాడు. రా.నా లోపలకెళ్లి వచ్చి అమ్మగారేరిరా?

కొణుజు : ఏ మఠానికో వెళ్లుంటారు శాశ్వతంగా...!

రా.నా. : ఒక్క ముక్కైనా సెప్పి ఎల్లొచ్చుగదరా !!

కొణుజు : మామగారి చితాభస్మాన్ని గంగానదిలో కలుపుతానని మురికికాలువలో పారేసిని మురికి మనిషి కదా తమరు. మీ మొహాన్ని చూస్తే తూ...అనాల్సి వస్తుందని జాలిపడి వెళ్లిపోయారు పాపం !

రా.నా. : పోయింది. సర్వనాశనమై పోయింది. నా పెజాసేవ మంటకరసిపోయింది. నా కలలు కల్లలైనాయి. యిప్పుడెందుకు నాకీ తొడుగు (టవల్ తీసి కింద పడేసి తొక్కుతాడు...చొక్కా చింపి పడేస్తాడు) నా సాటివాళ్లు ఎంతమంది లేరు. నేనే దొరకాలా?

కొణుజు : పిచ్చి ఎక్కిందండీ ! మా అయ్యగారికి పిచ్చి ఎక్కిందండీ!

(పాడుతూ డాన్స్ వేస్తుంటాడు. యస్పై వెనుక సత్తి పోలీస్ యూనిఫాంలో వస్తారు)

యస్పై : మిస్టర్ ! జనమేజయరావు ! మీ మామగారిని అతి దారుణంగా చంపిన వుదంతంలో ఏకైక నిందితుడివి. పరమ కిరాతకమైన నేరస్తుడివి. యిప్పుడు ఖైదీవి. ఏయ్...! టూనాట్ టూ సంకెళ్లు !

కొణుజు : వేలికి వుంగరం బదులు చేతికి సంకెళ్లు వచ్చాయి!

***(అయిపోయింది)***



42